# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 79 పేజీలు - 6 మంగళవారం 11 ఫిబ్రవరి 2025

## దొంతిని కలిసిన జల్లి కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/చెన్నారావుపేట, ఫిబ్రవరి 10:** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని జల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి జల్లి గ్రామ అభివృద్ధి విషయం గురించి చర్చించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు అంబాల రవి,ఇరుకుల శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, జరుపుల ప్రవీణ్,ఎండీ యాకుబ్ పాషా,జక్కు రవి,మాజీ సర్పంచ్ జరుపుల బిక్షం,కొర్ర మోహన్,కొర్ర భద్రు, శివ,శ్రీను,సుమన్ పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

- వాహనదారులకు సరైన పత్రాలు లేకుంటే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై ఝాన్సీ
- చిన్న గూడూరు మండల కేంద్రంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు..



**తొలి అక్షరం/చిన్న గూడూర్ ఫిబ్రవరి 10:** వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై ఝాన్సీ అన్నారు .ఆమె మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రు లు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రులపైచర్యలు ఉంటాయని ఆమెఅన్నారు. వాహనాలను తనిఖీలు చేశారు.

# ఎన్టీఆర్ అభిమాన సంఘం అడహక్ కమిటీ ఎన్నిక

- తొర్రూరులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఫిబ్రవరి 10:** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అడహక్ కమిటీని సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని కంటయపాలెం రోడ్డులో ఉన్న పాటిమీది గుడి ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అడహక్ కమిటీ కన్వీనర్ గా పేర్ల జంపన్న, కో-కన్వీనర్లుగా ధరావతు భీమానాయక్,సముద్రాల సోమన్న, ఎండీ మాలిక్,రామగిరి మురలీధర్, మంగళ పెల్లి ఆశయ్య, వీ.రమేష్,పల్లె ఏకాంతం,కొయ్యడ సాంబశివ గౌడ్, గౌరవ సలహాదారులుగా దొనికెన కుమారస్వామి,పోతురాజు యాకేందర్,తుర్పాటి చిన్న అంజయ్య,ఎన్నమనేని శ్రీనివాస్ రావు,అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,పేర్ల ఉప్పలయ్య,భాస్కర్,కమిటీ సభ్యులుగా మోటం శీను, నర్కుటి పుల్లయ్య,పస్తం ఉప్పలయ్య,పేర్ల సమ్మయ్య,గాదేగాని వెంకన్న, మానగాని అరుణ్ కుమార్, పత్తి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ పేర్ల జంపన్న మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు చేసిన మహోన్నత,పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి తెలుగు జాతిని గర్వించే విధంగా కృషిచేసిన మహానీయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం కోసం అడహక్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రాజకీయ పార్టీలు,కులాల, మతాలకు అతీతంగా పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## తంబూరు దయాకర్ రెడ్డికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య

- ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కాంక్షిస్తూ రావూరి రామచంద్రయ్య
- మనసున్న మహనీయుడు పది నియోజకవర్గ కార్యకర్తల గుండెల్లో నిలిచిపోయిన మహా గొప్ప నాయకుడు తంబూరి దయాకర్ రెడ్డి
- ఈ గొప్ప నాయకుడి పై నూట ఒక్క దేవుళ్ళ కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ రావూరి రామచంద్రయ్య



**తొలి అక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 10:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం ఇ రోజు జరిగిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావురి రామచంద్రయ్యఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి పది నియోజకవర్గాల్లో ఏ కార్యకర్తకీ ఏ సమస్య వచ్చినా ఏ కష్టం వచ్చినా నేనున్నానని ధైర్యం ఇచ్చుకుంటూ ముందుకు తీసుకు వెళ్తున్నటువంటి మన అందరి యువ నేత మంచి మనసున్న మహారాజు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేనల్లుడు తుంబూరి దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచి ఈ సందర్భంగా వారిని శాలువా తో సన్మానించి వారు నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ నూట ఒక్క దేవుళ్ళ కృప వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాలోత్ షహాశ్విక జన్మదిన వేడుకలు

- ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని మనసారా కోరుకుంటూ మట్ల కిషోర్

**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 10:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈరోజు జరిగిన మాలోత్ నవీన్ -సంధ్య దంపతుల ఏకైక కుమార్తె షహస్విక రెండవ సంవత్సర బర్త్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ వేని క్రాప్ సెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఏ ఎస్ ఎం అలాగే జినెక్స్ సేల్స్ ఆఫీసర్ ఈ కార్యక్రమంలో పాల్గొని కేకు తినిపించి పాప ను ఆనందపరిచారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అలాగే నూట ఒక్క దేవుళ్ళు దీవెనలు ఎల్లప్పుడూ పాపకు ఉండాలని కోరుకుంటూ దీవించడం జరిగింది ఈకార్యక్రమం లో విష్ణువర్ధన్ రెడ్డి- నవ్య, హుసేన్ -భవిత వెంకట్ నారాయణ- జ్యోతి పండు - పద్మ మట్ల, కిషోర్ గుగులోత్,వీరు నాయక్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు






## జయపురం గ్రామంలో ఇద్దరి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవం
















**తొలి అక్షరం/నర్సింహులపేట ఫిబ్రవరి 10:** మండలం జయపురం గ్రామంలో కాకతీయుల కాలంలో నిర్మాణం చేసిన వేణుగోపాలస్వామి, సీతారామస్వామిఆలయంలో సీతారామస్వామి, వేణుగోపాల స్వామి, రుక్మిణి,సత్యభామల కల్యాణోత్సవం ఒకే కళ్యాణ మండపంపై ఇద్దరి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవం వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముడుంబై రామానుజాచార్యులు, కల్యాణ అర్చకులుశ్రీకాంతాచార్యులు, ఆలయల దేవస్థాన చైర్మన్ నెలకుర్తి అశోక్ రెడ్డి, కమిటీ సభ్యులు, దాతల సహకారంతో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు తెలిపారు. **కళ్యాణ కార్యక్రమాలు ఇలా...** బుధవారం స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర మేఘశుద్ధ పౌర్ణమి రోజున ఉదయం 06-00 గంటలకు ఆరాధన విఘ్నేశ్వర పూజ, పుణ్యావచనము, రక్షబందనం, అంకుర్పాణ, యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ఠ, మూర్తికుంభరాధన, హెూమం, మధాహ్నం 12-00 గంటలకు ధ్వజరోహణం, (గరుడముద్ద), స్వామివారికి ఆరగింపు, 05-00 గంటలకు విఘ్నేశ్వర ఆరాధన, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 06-00 గంటలకు భేరిపూజ, హెూమము, ఎదుర్కోలు, స్వామివారి కళ్యాణం కార్యక్రమం, ఆలయాల అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, కల్యాణ అర్చకులు శ్రీకాంతాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కల్యాణానికి ముందుగా గ్రామంలో ఇంటింటా తలంబ్రాల బియ్యం సేకరించి అనంతరం ఆలయ ప్రాంగణంలో సీతారామస్వామి, వేణుగోపాల స్వామి, రుక్మిణి,సత్యభామల విగ్రహాలకు గ్రామస్థులు, భక్తుల సమక్షంలో ఎదుర్కోళ్లు కార్యక్రమం నిర్వహించనున్నారు.భక్తులు, దాతలు అందించిన పుస్తెలు, మెట్టెలతో అనంతరం కల్యాణోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయనున్నారు. మండలంతో పాటుతొర్రూరు, నెల్లికుదురు, దంతాలపల్లి, చిన్నగూడూర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్, మహబూబాబాద్ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రారున్నారు.

# ఆదర్శ అధికారి కిన్నెర యాకయ్య


- మండల బిఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు బండి రమేష్



**తొలి అక్షరం/నరసింహుల పేట ఫిబ్రవరి 10:** ప్రజల మనిషి, మండల ఆదర్శ అధికారి ఎంపీడీవో కిన్నెర యాకయ్య అని మండల బిఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవోగా పదోన్నతి పొందిన సందర్భంగా బండి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చాను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ..నర్సింహులపేట మండలంలో.. 12 సంవత్సరాలుగా కార్యదర్శిగా.. 2019 నుండి ఎంపీఓగా పెద్దవంగర, చిన్నగూడూరు, నర్సింహులపేటలో సమర్థవంతంగా సేవలు అందించి... ఇటీవల ఇంచార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులోనే.నర్సింహులపేట మండల ఎంపీడీవోగా కిన్నెర యాకయ్య పదోన్నతి పొందారు.నర్సింహులపేట మండలంలో కార్యదర్శిగా, ఎంపీఓగా, కిన్నెర యాకయ్య పదోన్నతి పొందడం పై.. ఆ శాఖ ఉద్యోగులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు పేదల కోసం నిరంతరం పనిచేసే అధికారి ఎంపిడిఓ కిన్నెర యాకయ్య అని ఆయన పేర్కొన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఎంపీడీవో కిన్నెర యాకయ్య కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నాగన్న, గ్రామపట్ట అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు మదర్, రాజు తదితరులు పాల్గొన్నారు.


## మూలబంద కుంటను పూడిక తీసివేతకు ఎమ్మెల్యే గోరం కనకయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు వినతి

**తొలి అక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 10:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ నందు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య పర్యటన లో భాగంగా మూల పోచారం రామన్నపేట కాచినపల్లి గ్రామాల మధ్యలో ఉన్న "ముల బంధం కుంటలోని, పూ డిక తీయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసి, శాలువతో సత్కరించి వారికి తెలియజేసిన గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఈలగే కుంటలో నీళ్ళు ఇనికిపోతున్నాయి అని చెప్పిన రైతులు.అందుకు వారు సానుకూలంగా స్పందించి,ఇరిగేషన్ డి ఈ ని మరియు ఏ ఈ లని పంపిస్తానని చెప్పారు. దానికి గ్రామస్తులు కృతజ్ఞతలు వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్షిక రాజు, ధారావత్ శీను వాసం యాకోబు, వాసం సత్యనారాయణ చింత బాబు తాటి లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ మహిళలు రైతులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన కాస్మెటిక్ కోర్సులు

**● ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా మహిళలు స్వయం శక్తితో ఎదగాలి ● సింగపూర్‌లోని అంతర్జాతీయ సదస్సు వేదికగా డాక్టర్ సామ రవీందర్ రెడ్డి అభ్యర్థన ● మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలతో ఎంఓయుకు ఆహ్వానం పలికిన అబిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్మెటిక్ సైన్స్**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి10:** నిన్నటి వరకు జరిగిన సింగపూర్ లోని సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో మొగిలిగిద్ద షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అలాగే షాద్ నగర్ రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల కోసం ఎంఓయుకు ఫ్రాన్స్ లోని యూరోపియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ తో కోలాబరేషన్ కలిగి ఉన్న అబిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్మెటిక్ సైన్స్ ముందుకు వచ్చిందని సింగపూర్ లోని సెమినార్ లో పాల్గొన్న డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తెలిపారు. సింగపూర్లో జరిగిన అంతర్జాతీయ సెమినార్ లో భాగంగా అక్కడికి పాల్గొనడానికి వెళ్లిన అసిస్టెంట్ ఇతని అభ్యర్థన మేరకు మహారాష్ట్ర లోని నాసిక్ కేంద్రంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రాన్స్ లోని యూరోపియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీతో అసోసియేట్ కలిగి ఉన్న అబిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఆన్లైన్ ద్వారా కోర్స్ నేర్పుటకు ముందుకొచ్చింది. ఆయా కాలేజీలు అవసరమైన ప్రాసెస్ తో, అభ్యర్థనతో ముందుకు వస్తే ఆన్లైన్ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన కాస్మెటిక్ కోర్సులు ఆయా కళాశాలల విద్యార్థినిలకు నేర్పిస్తామని ఇన్స్టిట్యూట్ ప్రతినిధి తెలిపారు. ఈ ఇనిస్ట్యూట్ కోర్స్ ద్వారా అమ్మాయిలు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ను ఈజీగా పొందుతారని ప్రత్యేకంగా మొట్టమొదటిసారిగా ఈటబుల్ కాస్మెటిక్స్ పై ప్రయోగాలు నిర్వహించి అత్యంత సులభంగా అత్యధిక ఫలితాలు ఇచ్చే కాస్మెటిక్స్ తయారీ విధానం ,వాడే విధానం, దాని ద్వారా ఉపాధి పొందే మార్గాలు తెలిపే విధంగా ట్రైనింగ్ ఇస్తారని దానికి అనుగుణంగా సర్టిఫికెట్లు కూడా ఇస్తారని తెలపడం జరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా మహిళలు స్వయం శక్తితో పెరిగేటువంటి అవకాశం కూడా కలుగుతుందని ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ సకీనా పంజాబ్ వివరించారు. ఈ సందర్భంగా ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిది డాక్టర్ సకినా పంజాబ్ గారికి సెమినార్ లో పాల్గొన్న డాక్టర్ సామ రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఒకవేళ ఒప్పందం పూర్తయితే ఈ ప్రాంతంలో అంతర్జాతీయ సంస్థల కొలాబరేషన్ తొ ఎం ఓ యు కలిగిన మొదటి విద్యాలయాలుగా మన ప్రాంతంలో ఈ కళాశాలు నిలుస్తాయని మొగిలిగిద్ద అసిస్టంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు. అలాగే ఈ ప్రాంతం నుంచి అంతర్జాతీయ సదస్సుకు వెళ్లినందుకు చాలా సంతోషంగా ఉందని అవకాశం వస్తే ఇంకా ఇలాంటి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన సంస్థలతో ఈ ప్రాంత ప్రభుత్వ విద్యాలయాలకు ఎమ్ ఓ యూ కోసం ప్రయత్నిస్తానని దానిద్వారా స్వయం ఉపాధి పథకాలకు అవకాశం కల్పించే ప్రయత్నం చేస్తానని తెలుపడం జరిగింది.